www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం

భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 6(వార్తా వేదిక సూర్య): మండలంలోని ఇంద్రియాల గ్రామం రాజగోపాల స్వామి దేవస్థాన భూమి ( సర్వేనెంబర్ 460/1,460/2, 460/3 ) ని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జాకు పాల్పడుతున్నారని, భూమిని కబ్జాదారుల కబంధ హస్తాల నుండి విముక్తి కల్పించాలని కోరుతూ దేవస్థాన కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణతో పాటు నాయకులు గురు వారం భూదాన్ పోచంపల్లిలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు . దేవుని భూమిని సర్వే అయ్యేవరకు భూమిని సాగు చేయకుండా నిలిపివేయాలని కోరారు . గ్రామ మాజీ సర్పంచ్ లు బండి కృష్ణ గౌడ్, టింగిల్ కార్ వెంకటేష్, నాయకులు పానుగంటి లింగస్వామి, భీమగోని రాజారాం, బద్దం రాజేశ్వర్, ఎర్ర లక్ష్మణ్,చింతల ఉపేందర్, దొడ్డి సుధాకర్ ,గరిసే మురళి,తదితరులు పాల్గొన్నారు .



తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 101 | శుక్రవారం | 07, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# వర్గీకరణను అడ్డుకునే
# కుట్రలు సాగవు

- ఎవనికీ భయపడేది లేదు
- బట్టేబాజ్ మాటలతో జాతిని మోసం చేసేటోన్నికాదు
- న్యాయపరమైన సమస్యలు రాకుండా వర్గీకరణను ముందుకు తీసుకెళ్తున్నాం
- వివాదాలు సృష్టించి అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- వారిని లీగల్‌గా ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు
- ఇప్పటికే ఆలస్యమైంది.. ఇంకా సాగదీసి ఎస్సీలకు అన్యాయం జరగనివ్వను
- శాస్త్రీయంగా స్టడీ చేసి కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది
- కమిషన్ నివేదిక ప్రకారం ముందుకెళ్తాం
- మంత్రి దామోదర రాజనర్సింహా



హైదరాబాద్,వార్త వేదిక సూర్య): దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ కల నెరవేరుతున్న సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ని, హైదరాబాద్‌లోని తన నివాసంలో(మినిస్టర్స్ క్వార్టర్స్) మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులు, ప్రజలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.మంత్రిని ఘనంగా సన్మానించి, ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వారితో మాట్లాడారు. మాదిగల సమిష్టి కృషి, సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించాలన్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, సీఎం రేవంత్ రెడ్డి కమిట్‌మెంట్ వల్లే వర్గీకరణ సాధ్యమవుతోంది.

బట్టేబాజ్ మాటలు మాట్లాడి జాతిని మోసం చేసే వాడిని కాదు నేను. ఎవనికీ భయపడే తత్వం కాదు నాది.వర్గీకరణ కేసు సుప్రీంకోర్టులో 14 ఏండ్లు పెండింగ్‌లో ఉన్నది.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వర్గీకరణ చేస్తాం అని ఎన్నికలకు ముందే చెప్పాం. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే గారే స్వయంగా చేవెళ్ల డిక్లరేషన్‌లో వర్గీకరణపై ప్రకటన చేశారు.

మీ అందరి ఆశీర్వాదంతో 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చాం. అధికారంలోకి వచ్చిన వెంటనే సుప్రీంకోర్టులో టాప్ మోస్ట్ అడ్వకేట్‌ను ప్రభుత్వం తరపున నియమించి, వర్గీకరణకు అనుకూలంగా వాదింపజేశాం. సీఎం సూచనల మేరకు మాదిగ నాయకులు, మేధావుల బృందాన్ని తీసుకుని నేనే పలుమార్లు ఢిల్లీకి వెళ్లి, విచారణ జరుగుతున్న తీరును పర్యవేక్షించాం.

దశాబ్ద కాలానికిపైగా పెండింగ్‌లో ఉన్న కేసులో 6 నెలల్లో తీర్పు వచ్చేలా చర్యలు తీసుకున్నాం. ఆగస్టు ఒకటిన వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన వెంటనే, సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించాం. తీర్పు వచ్చిన గంటలోపలే వర్గీకరణకు అనుకూలంగా ముఖ్యమంత్రితో అసెంబ్లీలో ప్రకటన చేయించాం.

కోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణ చేసేందుకు కేబినేట్ సబ్ కమిటీని నియమించి, వర్గీకరణపై చర్చించాం. చట్టపరమైన సమస్యలు రాకుండా, వన్ మెంబర్ కమిషన్ నియమించడం జరిగింది. రిటైర్డ్ జస్టిస్ చైర్మన్‌గా ఉన్న వన్ మ్యాన్ కమిషన్ ఉమ్మడి పది జిల్లాల్లో పర్యటించి, అన్ని కులాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ పరమైన అంశాలపై స్టడీ చేసింది.

సుప్రీంకోర్టు చెప్పిన విధంగా Empirical dataను సేకరించింది. అలాగే, అన్ని వర్గాల నుంచి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పద్ధతి ద్వారా నెల రోజుల పాటు వినతులు స్వీకరించింది. సుమారు 8 వేలకుపైగా వినతులను పరిశీలించి, క్రోడీకరించి నివేదిక తయారు చేసింది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయకుండా, కమిషన్ రిపోర్ట్ ఇచ్చిన రోజే కేబినేట్ సబ్ కమిటీ ఆమోదించేలా చర్యలు తీసుకున్నాం. ఆలస్యం కావొద్దు, ఇంకా అన్యాయం జరగొద్దు అని మరునాడే కేబినేట్‌లో కమిషన్ రిపోర్ట్‌ను ఆమోదింపజేసు కున్నాం. క్రిమిలేయర్ పెట్టాలన్న కమిషన్ రికమండేషన్‌ను రిజెక్ట్ చేశాం.జనాభా, empirical data ఆధారంగా మూడు గ్రూపులుగా మొత్తం 59 కులాలను కమిషన్ వర్గీకరించింది. ఆ రికమండేషన్లకు మరునాడే కేబినేట్ ఆమోదం తీసుకుని, అదేనాడు అసెంబ్లీలో సీఎం గారితో తీర్మానం చేయించుకున్నాం.

ప్రత్యక్షంగా, పరోక్షంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు సుమారు 9.8 శాతం రిజర్వేషన్లు సాధించాం. గ్రూప్ వన్‌లో 0.77 శాతం, గ్రూప్ 2లో 9 శాతం మనకే వచ్చింది.ఇప్పటికే ఆలస్యమైంది. ఇంకా అన్యాయం జరగొద్దన్న సదుద్దేశంతో వీలైనంత వేగంగా చర్యలు తీసుకున్నాం.

కోర్టు కేసులు, లీగల్ సమస్యలు రాకుండా జాగ్రత్తగా వర్గీకరణను ముందుకు తీసుకెళ్లాం.వర్గీకరణ జరగడం ఇష్టంలేని వ్యక్తులు, వర్గీకరణ పేరిట మనుగడ సాగించాలనుకునే వ్యక్తులు దీన్ని జీర్ణించుకోలేకపోతు న్నారు. వ్యక్తిగత విమర్శలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. వారిలా చిల్లర మాటలు, బట్టేబాజ్ మాటలు మాట్లాడి జాతిని మోసం చేసే వ్యక్తిని కాదు నేను. ఎవనికీ భయపడే తత్వం కాదు.. వర్గీకరణ చేసి తీరుతాం. అన్న దమ్ముల్లా ఉండాల్సిన మాల, మాదిగల నడుమ వివాదాలు, న్యాయ పరమైన చిక్కులు సృష్టించి వర్గీకరణను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారు. వాళ్లను లీగల్‌గా ఎలా ఎదుర్కోవాలో, దశాబ్దాల వర్గీకరణ ఆకాంక్షను ఎలా నెరవేర్చాలో మాకు తెలుసు. సమాజంలో అందరికీ సమాన హక్కులు, సమన్యాయం దక్కాలన్నదే కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్.

ఆ కమిట్‌మెంట్‌తోనే సీఎం రేవంత్ రెడ్డి , ఆయన నాయకత్వంలోని మా ప్రభుత్వం ముందుకెళ్తున్నది.మాదిగలు ఇంకా డప్పులు కొట్టేకాన్నే ఆగిపోవద్దు. కంప్యూటర్లు పట్టి కోడింగ్ కొట్టాలే. అమెరికా పోవాలె. ఆఫీసర్లు కావాలె. వ్యాపారాలు చేయాలే. ఆత్మగౌరవంతో బతకాలె.



## శాంతియుతంగా సాగునీటిని సాధించుకుందాం : అనంతరెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 6 (వార్త వేదిక సూర్య): శాంతియుతంగా రైతుల అందరం కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సాగునీటి జలాలను సాధించుకుందామని శ్రీ అంధోల్ మైసమ్మ జలసాధన సమితి నాయకులు కొంతం అనంతరెడ్డి పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగడపల్లి గ్రామంలో గురువారం జలసాధన సమితి నాయకులు బొజ్జ వెంకన్న ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. రైతులు ప్రతీ ఒక్కరూ మనకు సాగు నీళ్ళు తెచ్చుకోవాలని అన్నారు. మాకు భూములు లేవు, మేము కేవలం చేపలు పట్టి జీవనోపాధి పొందేవాళ్ళం, చెరువులో నీళ్ళు లేక మాకు ఉన్న ఆ ఆధారం కూడా లేకుండా పోయిందని అడ్డా పై కూలీ పనులకు వెళ్తున్నామని ముదిరాజులు వాపోయారు. గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా ఒక్క తాటిపైకి వచ్చి సాగునీటి సాధన పోరాటంలో తాము భాగస్వాములమవుతామన్నారు. గ్రామంలో గ్రామ కమిటీ వేసుకుంటామన్నారు. ప్రభుత్వాన్ని శాంతియుతంగా ఒప్పించి సాగు నీళ్ళని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పిడి రఘునందన్ రెడ్డి, గుండబోయిన సత్యనారాయణ, కేతరాజు గోపాల్, జాల నరసింహ, చీకూరి ఈదయ్య, వెన్ రెడ్డి మోహన్ రెడ్డి, బొప్పిడి రాం రెడ్డి, రామచంద్రం, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, గుండబోయిన వెంకటేష్ యాదవ్, బూడిద జగన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపి సుధాకర్, మెట్టు సుదర్శన్ రెడ్డితో పాటు గ్రామ రైతులు, ముదిరాజు సంఘం ప్రతినిదులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సరోత్తమరెడ్డిని గెలిపించాలి : బిజెపి నేత బిక్షం గౌడ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 6 (వార్త వేదిక సూర్య): ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన సరోత్తమరెడ్డి ని గెలిపించాలని ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ కోరారు. చౌటుప్పల్ లో గురువారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జాతీయ భావాలు



కలిగిన సరోత్తమరెడ్డి కీ ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు, వనం ధనంజయ, బుడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**- చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్**

చౌటుప్పల్, ఫిబ్రవరి 6 (వార్త వేదిక సూర్య): మునుగోడు నియోజకవర్గ ప్రజల పట్ల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆపద్బాంధవుడు అని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిరంతరం పని చేయడమే కాకుండా ఆపదలో ఉన్న పేదలకు తన వంతు సహాయం అందిస్తూ ఆపద్బాంధవునిగా ఆదుకుంటున్నా రన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి ఒకటిగా అమలు చేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, సాగు, తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతుం దన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విప్లవ్ కుమార్ గౌడ్ కోరారు.







ఎంసీహెచ్‌ఆర్డీ లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.

## పాలమూరుకు శాపం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): పార్లమెంట్ సాక్షిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయహోదా ఇవ్వమని కేంద్రం ప్రకటిం చడంపై బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి. పాలమూరు బిడ్డననే రేవంత్ రెడ్డి ఏడాదిగా పాలమూరు ఎత్తిపోతల పనులను పడావుపెట్టాడు. 31 సార్లు ఢిల్లీకి వెళ్లినా రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా పాలమూరు ఎత్తిపోతల గురించి కేంద్రాన్ని అడిగిన పాపాన పోలేదు. ఏడాదిగా ఏపీ అక్రమంగా నీళ్లను తరలిస్తున్నా సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి తీసుకున్న చర్యలు శూన్యం. 90 శాతం పూర్తయిన పాలమూరు ఎత్తిపోతలలో మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయకుండా రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. 12 మంది ఎమ్మెల్యేలను గెలిపించినందుకు కాంగ్రెస్, ఒక ఎంపీని గెలిపించినందుకు బీజేపీ పాలమూరు ప్రజలకు ఇస్తున్న రిటర్న్ గిఫ్ట్ ఇదేనా ? పాలమూరు సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయహోదా ఇస్తానన్న ప్రధాని మోడీ మాట తప్పాడు.

## ఏకకాలంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

- సర్పంచులకు పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి
- లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): రైతు భరోసా నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏకకాలంలో రైతు భరోసా నిధులు అన్నిటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సర్పంచులకు పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురువారం రోజున పలువురు తాజా మాజీ సర్పంచులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రైతాంగం పడుతున్న కష్టాలపై, పెండింగ్ బిల్లులు విడుదల కాక పడుతున్న ఇబ్బందుల గురించి కవిత దృష్టికి తీసుకొచ్చారు.

కవిత మాట్లాడుతూ... రైతు భరోసా విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుందని ధ్వజమెత్తారు. కెసిఆర్ హయాంలో రైతుబంధు నిధులు టంగుటంగు మని రైతుల ఖాతాలో పడేవని, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం దశలవారీగా నామమాత్రపు నిధులను మాత్రమే విడుదల చేస్తూ రైతులను ఇబ్బందులపాలు చేస్తుందని విమర్శించారు.

రైతులు పంట వేసి చాలా కాలం అవుతున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయి



నిధులు విడుదల చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది రైతులకు ద్రోహం చేయడమేనని స్పష్టం చేశారు. రైతులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తే తాము రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సర్పంచులకు పెండింగ్ బిల్లులపై స్పందిస్తూ... సర్పంచుల పదవీకాలం పూర్తయి ఏడాది అయినా ఇంకా నిధులు విడుదల చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తున్న దని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేసిన గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే సర్పంచులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జాతీయ సమైక్యత క్యాంపులో అత్యుత్తమ ప్రతిభ



సంగారెడ్డి, (వార్త వేదిక సూర్య): అటానమస్ కళాశాలలో జరిగిన ఏడు రోజుల జాతీయ సమైక్యత శిబిరంలో మూడవరోజు,జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బి.మణికంఠ,వై. సాయిశ్రీకర్, అల్లంరాజు,అనన్య శ్రుతి,దినేష్ కుమార్,దేరంగుల హర్షిత,ఎం. పావని అలేఖ్య తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించారు. బోనాలతో పాటు పోతురాజు నృత్యాలతో ఉరుతలుగించిన వీరు 11 రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అబ్బురపరిచారు. వీరి ప్రతిభకు జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.సట్ల శోభా రాణి సీఎంఆర్ఐటి సీఎంఆర్ఐటి నుండి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కంటిజెంట్ లీడర్ శ్రీమతి ఓగురి నిఖిల, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రశంసలు కురిపించారు. అదనంగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ కాంపల్లి అర్జున్, డాక్టర్ ఎలిజబెత్ రాణి, డాక్టర్ వి. రాజేశం, డాక్టర్ రావర్తి శ్రీనివాస్ తదితర అధ్యాపకులు వీరి ప్రదర్శనను లైవ్లో వీక్షించి అభినందించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఈనెల 15 నుండి కేరమ్స్ పోటీలు

**ఎల్ బి నగర్, జనవరి 6(వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా కేరమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 52వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్-డిస్ట్రిక్ట్ కేరమ్ టోర్నమెంట్ 2024-25 ను ఫిబ్రవరి 15 నుండి 18 వరకు హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు క్యాట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, రంగారెడ్డి జిల్లా కేరమ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పొగుల రాంబాబు సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈటోర్నమెంట్‌లో పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, వెటరన్ సింగిల్స్, పురుషుల డబుల్స్ పోటీలు ఉంటాయన్నారు. బయటి జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు ఉచిత భోజనంతో పాటు ప్రాథమిక వసతి సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. పేర్లు నమోదుకు ఈనెల 11 చివరి తేదిగా పేర్కొన్నారు. నమోదు మరియు మరిన్ని వివరాల కోసం 98485 46234, 94403 07023 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి డప్పులు అందించిన జి.రాజు కుమార్, శేఖర్ మాదిగలు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమానికి మాదిగ సోదరులందరూ కథం తొక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావేరి డెవలపర్స్ అండ్ మార్కెటింగ్ అధినేత గుంటి రాజకుమార్, ప్రముఖ వ్యాపారవేత్త రాజేంద్రనగర్ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు జోగి శేఖర్ మాదిగలు అన్నారు. లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమంలో భాగంగా డప్పులను వారు సమకూర్చి గురువారం జై భీమ్ జైరాం సంఘం ప్రేమావతి పేట వారికి అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మన హక్కులను మనమే పోరాడి ప్రభుత్వం నుంచి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోల్కొండ రాజకుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఉపేందర్, సుమన్, గౌతమ్, జనార్ధన్, ప్రసాద్, కోరని టిల్లు తదితరులు పాల్గొని డప్పులు వాయించారు.

## శివరామకృష్ణ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిది లోని కిస్మత్ పూర్ శివరామకృష్ణ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ హాజరు కానున్నట్లు వారు వెల్లడించారు. ఈ మేరకు స్వామి గౌడ్‌కు గురువారం వారు



మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానికులు రావాలని ఆహ్వానించారు.

## మణికొండ మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**గండిపేట(వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్



కిరణ్ గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

మున్సిపల్ పరిధిలో చెరువులో, దోమల నివారణ, రోడ్లు మరమ్మత్తులు తదితర విషయాలకు కలెక్టర్కు విన్నవించారు. త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సమస్య లేకుండా చూడాలని కోరారు.

## టియుటిఎఫ్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసం నామినేషన్‌కు తరలిరాండి

### - రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి)



**సికింద్రాబాద్ ఫిబ్రవరి 06(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్గొండ -ఖమ్మం-వరంగల్ టి యు టి ఎఫ్ తెలంగాణ శాసనమండలి అధికార టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జంగిటి కైలాసం 07/2/2025 రోజున మధ్యాహ్నం 12:00 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అదేవిధంగా ఎన్.జి కళాశాల నుండి ర్యాలీ నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమానికి వివిధ హొదల ఉన్న సంఘ నేతలు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి) పిలుపునిచ్చారు.







## ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి శ్రీధర్‌బాబు

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవనం, త్రాగునీటి శుద్ధి కేంద్రాల ప్రారంభోత్సవం

### హజరైన మంత్రి శ్రీధర్‌బాబు, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వం చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.



గురువారం రాజేంద్రనగర్ నియోజక వర్గం బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కార్యాలయాన్ని, త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో నీటి ఎద్దడి నివారణకు హిమాయత్ సాగర్ జలాశయం నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు 6 కోట్ల వ్యయంతో 35 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి పారిశుద్ధ ప్లాంటును వినియోగంలోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. కాలనీలో కనీస సౌకర్యాల కల్పన కోసం 215 కోట్లు కేటాయించి సిసి రోడ్లు, బీ.టీ రోడ్లు,కమ్యూనిటీ హాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, వీధి దీపాలు సమకూర్చుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఓఆర్ఆర్ అవతల పరిసరాల గ్రామాల్లో 780 కోట్లతో నీటి ఎద్దడి నివారణ కొరకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 7 టీఎంసీల గోదావరి నీటిని హైదరాబాద్ నగరానికి తెచ్చేందుకు కావలసిన టెండర్ల



ప్రక్రియను పూర్తి చేసినట్లు వెల్లడించారు. మూసి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని అన్నారు. ఈరోజు 9.50 లక్షల వ్యయంతో అన్ని హంగులు కలిగిన నూతన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ భవన సముదాయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని మంత్రి అన్నారు. చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని అన్నారు. ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదవారికి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయుటకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,



మాజీ మేయర్లు, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా పెద్దపులి కిషన్ జన్మదిన వేడుకలు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెద్ద పులి కిషన్ కృష్ణ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఖానాపూర్ ప్రజలు కోరుకుంటున్నారు. పెద్దపులి కిషన్ 42వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన నివాసం వద్ద ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ మేరకు నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై అభిమానంతో జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. నిరంతరం ప్రజల కోసం పని చేస్తూ వారి కష్టసుఖాల్లో తోడుంటానని తెలిపారు.





## బ్రాహ్మణపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం హామీ పనులపై సామాజిక తనిఖీ

### ఉపాధి పనులను యాదాద్రి భువనగిరి జిల్లా నాగిరెడ్డి డి ఆర్ డి ఓ ఆకస్మికంగా తనిఖీ

**గుండాల వార్త వేదిక సూర్య గురువారం ఫిబ్రవరి 06:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీలో భాగంగా గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

మండలంలోని గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులపై ప్రిసైడింగ్ అధికారి డి ఆర్ డి ఓ సమక్షంలో చేపట్టిన పనులను వివరించారు. అంతకు ముందు చేపట్టిన సామాజిక తనిఖీల్లో ఏ ఏ గ్రామాల్లో ఎంత మేరకు తప్పిదాలు చోటు చేసుకున్నది సామాజిక తనిఖీ బృందాలు అధికారులకు వివరించారు.

ఈ సందర్బంగా వారు కూలీల హాజరు తీసుకొని వారితో ముఖముకి మాట్లాడారు సకాలంలో పనికి రావాలని, పనికి తగ్గ వేతనం కూడా వస్తుంది అని చెప్పారు అనంతరం చెట్ల మొక్కల పనులను కూడ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దేవేందర్ రావు,ఏపీ ఓ ఇమ్మాన్యల్, పంచాయతీ కార్యదర్శి సీఎచ్ సోఫియా,టి ఏ మచ్చగిరి, పల్లవి, ఎఫ్ఏ ఐలయ్య, కారోబార్ శ్రీను గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నీరజ్ మృతి బాధాకరం...

### ఈ తరహా ఘటనలు చోటు చేసుకోవద్దు విద్యార్థి మృతిపై తీవ్ర విచారణ జరపాలి.

### సుద్దాల వేద పండితులు వేపా నర్సింహమూర్తి శర్మ.



**గుండాల వార్త వేదిక సూర్య ఫిబ్రవరి గురువారం 06:** షాద్ నగర్ పట్టణానికి చెందిన నీరజ్ అనే పదవ తరగతి విద్యార్థి పాఠశాల భవనం పైనుంచి దూకి మృతిచెందడం చాలా బాధాకరమని, దురదృష్ట కరమని వేపా నర్సింహమూర్తి అన్నారు. చదువు పేరుతో విద్యార్థులను చిన్నారి మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, విద్యార్థులకు నచ్చిన వాతావరణంలో విద్యాబోధన చేయడం శ్రేయస్కరమని అభిప్రాయ పడ్డారు. నీరజ్ అనే విద్యార్థి మృతి వారి కుటుంబానికి తీరనిలోటని, విద్యార్థి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకున్నట్లు పేర్కొన్నారు.



## ఘనంగా సహస్ర ఘటాభిషేకం

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 6(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సహస్ర ఘ టాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయక దుస్తులు ధరించి టూరిజం పార్కు నుండి మార్కండేశ్వర స్వామి దేవాలయం వరకు భారీగా ర్యాలీతో బిందెలో నీటితో నింపిన జలాన్ని తీసుకొచ్చి శివలింగానికి జలాభిషేకం చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయంలో పొన్న సేవ, శివ పంచాయతన యజ్ఞం, ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ, జిల్లా నాయకులు తడక వెంకటేష్, తడక రమేష్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ , నాయకులు కర్నాటి బాలరాజు, సురపల్లి రమేష్, గుండు ఉప్పలయ్య సూరపల్లి రాము , గంజి బాలరాజు, మంగళపల్లి రమేష్, మిర్యాల వెంకటేశం, దుద్యాల బాలకృష్ణ ,ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, అంకం యాదగిరి , సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు మెరుగు యతీనందం , చిక్క వెంకటేశం, జిట్ట చంద్రమౌళి, ఆటిపాముల నాగేష్ , నక్క రామచంద్రం , వనం కృష్ణ,బడుగు బా లమని, గుండు జయలక్ష్మి, దును క పద్మావతి, పొట్ట బత్తిని శిరీష, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# మణికొండ మున్సిపాలిటీలో రోడ్ల సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

**- బీఆర్ఎస్ పార్టీ నాయకుల మండిపాటు**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉపేంద్రనాథ్ రెడ్డి మండిపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపేందర్ నాథ్ రెడ్డి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రధానంగా తిరుమల హిల్స్ రోడ్ నెంబర్ 12 కూడలిలో రోడ్డు దారుణంగా దెబ్బతిందని అన్నారు. బయోత్ కాలనీ కూడలిలో రోడ్డు అంతా ఎగుడు దిగుడుగా మారి ప్రయాణాలు చేయడానికి వీలు లేకుండా తయారైందని అన్నారు. అంతే కాకుండా స్థానికంగా ఉన్న గోల్డెన్ టెంపుల్ వద్ద రహదారి మరమ్మతుల నేపథ్యంలో రోడ్డును తొవ్వి వదిలేశారని, అంతే కాకుండా జలమండలి వారు రోడ్డులో తవ్వి అలాగే వదిలేశారన్నారు. దీంతో ప్రయాణాలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులలో ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజల పక్షాన పోరాటాన్ని సాగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ గౌడ్, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణరావు, సంఘం శ్రీకాంత్, మహమ్మద్ అక్రమ్, షేక్ షరీఫ్, ఆరిఫ్ మహమ్మద్, శ్రీనివాస్ చారి, సురేందర్, రాజు, భాష, శ్రీధర్, చంద్రశేఖర్, సుమనాలిని, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కాకుండా రిజర్వేషన్లను పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచించాలి

**తొర్రూర్, ఫిబ్రవరి 06(వార్త వేదిక సూర్య):** తొర్రూరు పట్టణ కేంద్రంలో స్థానిక మాల మహానాడు సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి విచ్చేసిన జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్.

ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్‌తో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కాకుండా దళితుల రిజర్వేషన్లు పెంచే దిశగా కృషి చేయాలని సూచించడం జరిగినది రెండు రోజుల క్రితం శాసనమండలి శాసనసభలో ఎస్సీ వారికి కరుణ బిల్లును ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దళిత జాతిని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా మనువాదుల మెప్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని హెచ్చరించారు.

ఈ సందర్భంగా దళిత జాతి రిజర్వేషన్లను పెంచేందుకు జాతీయ మాల మహానాడు ముందుండి పోరాటం చేస్తుందని దళిత జాతి బిడ్డలందరు పాల్గొనాలని కోరడం జరిగినది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసి దళితుల సంఖ్యను తక్కువ చూపించి రిజర్వేషన్ తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారని తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ చిట్టిమల్ల కిరణ్ లకు మల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

**- రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవ్‌పల్లి డివిజన్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మైలార్దేవ్‌పల్లి డివిజన్లో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి పనులలో భాగంగా కాలనీలోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా ఆయన అధికారులతో కలిసి స్థానికంగా పర్యటించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎవరికీ ఎలాంటి సమస్యలు తలెత్తిన పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహ మూర్తి, జలమండలి జీఎం ఖాదర్, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, లోక్నాథ్ ప్రాజెక్టు ఆఫీసర్ సలా ఉద్దీన్, డీఈ సత్య నారాయణ, మజ్హర్, ఇబ్రహీం ఇసాక్ అలిముద్దీన్, షేక్ వాయిద్. కాలేజ్ దాసు, రావుల భాస్కర్, జబ్బార్ పాషా, అలీ, ఎన్.శంకర్, పాండు యాదవ్, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి

**- మంత్రి శ్రీధర్ బాబు**



**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక అభివృద్ధి సంక్షేమలపై దృష్టి సారించిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నిష్పక్ష పాత పాలన అందిస్తున్నామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ, బ్లాక్ అధ్యక్షుడు మహమ్మద్ కాలింగ్,టి ప్రేమ్ గౌడ్, అర్జున్, మన్న వెంకటేష్, నరసింహ, సరికొండ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, రామ కృష్ణారెడ్డి, శేఖర్, సిద్ధం జగదీష్, లక్ష్మారెడ్డి, అనిల్, ఎల్లప్ప, బస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వర్సిటీ, ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరించుకున్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని అగ్రి హబ్ కార్యాలయంలో ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్, ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి రామచంద్రలు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. నేలలోని పోషకాల స్థాయిలని గురించే సెన్సార్లపై కలిసి పని చేసేందుకు ఈ ఒప్పంద తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం, సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ ఎన్విరాన్మెంట్ సంచాలకులు డాక్టర్ కె.పి.వాణి, నేలల ఆరోగ్యం, యాజమాన్యం విభాగాధిపతి డాక్టర్ ఏ.మాధవి తదితరులు పాల్గొన్నారు.








# తులం బంగారం ఎప్పుడిస్తారు..?

**- సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్**

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 06(వార్త వేదిక సూర్య):** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఎప్పుడిస్తారాని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గురువారం తుకారాం గేట్ రియో పాయింట్ నందు కళ్యాణి లక్ష్మి షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయనా మాట్లాడుతూ... రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, యువ నేతలు తీగుళ్ళ రామేశ్వర్ గౌడ్, బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని లక్ష్మి ప్రసన్న శ్రీనివాస్, స్థానిక నేతలు ఉన్నారు

# పేట మోడల్ స్కూల్లో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం..

**పెద్ద శంకరంపేట (వార్త వేదిక సూర్య) ఫిబ్రవరి 6:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం తిరుమలాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ అడ్మిషన్ల కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీలత తెలిపారు.. తరగతులు వారిగా 6వ తరగతి ప్రవేశానికి 100 సీట్లు.. 7వ తరగతి ఏడు సీట్లకు ఓసి జనరల్ 4, బీసీ బాలిక 1, బి సి బి జనరల్ 2...8 వ తరగతి 3 సీట్లకు ఓసి జనరల్ 2, బీసీ ఏ జనరల్ 1..9వ



తరగతి 3 సీట్లకు ఓసి జనరల్ 2, ఎస్సీ జనరల్ 1.. పదవ తరగతి 2 సీట్లకు ఎస్టీ జనరల్ ఒకటి, ఓసీ జనరల్ ఒకటి ఖాళీల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉచిత పుస్తకాలు ఉచిత యూనిఫామ్ భోజన సదుపాయం కల్పిస్తామని ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 28/02/ 2025 వరకు సంబంధిత పత్రాలతో అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీలత తెలిపారు.. పరీక్ష తేదీ 13/04/2025 నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఎల్బీనగర్ కూడలిలో మరణించిన భవన నిర్మాణ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి : లింగంగౌడ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 06(వార్త వేదిక సూర్య):** భవన నిర్మాణ దారుని నిర్లక్ష్యం వల్ల ఎల్బీనగర్ కూడలి సమీపంలో పిల్లర్ల నిర్మాణంలో పనిచేస్తున్న ఘటనలో మట్టికూలీ ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి బీసీ సంక్షేమ సంఘం తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ దీనికి కారకులైన కాంట్రాక్టర్ ఆ యొక్క నిర్మాణ ఓనర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడడం అందులో వీరు నిరుపేద కూలీలని రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వారివని వారి ఒక్కో కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని చెల్లించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.



## మెదక్ జిల్లా నూతన అధ్యక్షుడు
# మల్లేష్ గౌడ్‌కి సన్మానం..

**పెద్ద శంకరంపేట్, ఫిబ్రవరి 6 (వార్త వేదిక సూర్య):** మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా వోల్దాస్ మల్లేష్ గౌడ్ ను రాష్ట్ర నాయకత్వం నియమించగా జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు బొకేలతో



ఘనంగా సత్కరించారు.. అనంతరం పేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రజా సమస్యలపై పోరాడటానికి మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఓబీసీ సెల్ అధ్యక్షులు బండల శ్రావణ్.. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలను కొట్టి దోచి పెట్టె విధంగా కేంద్ర బడ్జెట్

**మోత్కూరు ఫిబ్రవరి 06( వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025-2026 బడ్జెట్లో, పేదల కడుపుకొట్టి సంపన్నులకు దోచిపెట్టే విధంగా ఉందని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. గురువారం నాడు మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటనర్సు మాట్లాడుతూ..కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకు, మహిళలకు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా , సంపన్న వర్గాలకు, పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేవిధంగా ఉందని అన్నారు. ప్రజలకు కొనుగోలు శక్తిని పెంచే ప్రతిపాదన కాని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి, సామాన్య ప్రజలకు లాభం చేకూర్చలా ఏ ఒక్క అంశం లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణా రాష్టానికి తీవ్ర అన్యాయం చేసిందని, ఈ రాష్ట్రంలో బా.జ.పా. 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు ఉన్నారని అందులో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేవడంలో పూర్తిగా విఫలమైయ్యారని ఆరోపించారు.




ఇప్పటికైనా సామాన్యులకు మేలు చేసే విధంగా బడ్జెట్ను రూపొందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, నాయకులు చింతకింది సోమరాజు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదం చేయడంపై రేవంత్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం

**మోత్కూరు: ఫ్రిబ్రవరి 06( వార్త వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుంగతుర్తి మందులు సామేల్ చిత్రపటాలకు యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మోత్కూరులోని గాంధీనగర్ "కాలనీ "వద్ద పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ మాదిగలు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం షెడ్యూల్ కులంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కవోని ధైర్యంతో వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం చేయడం నిజంగా హర్షించదగ్గ విషయమని అన్నారు. ఎస్.సి.వర్గీకరణ అనేది మాల, మాదిగల సంబంధించిన అంశం కాదని వర్గీకరణ లేకుంటే మాదిగలు అన్యాయం జరుగుతుందని మూడు దశాబ్దాలుగా చిరకాల కోరిక ను రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం చేయడం గొప్ప నిర్ణయమని ..ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని



కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవి శెట్టి అవిలిమల్లు, యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, నాయకులు మెంట నర్సింహ్మా ,పల్లె బిక్షం, కూరేళ్ల శ్రీరాములు, పల్లపు సమ్మయ్య,కూరేళ్ల నరసింహ,కూరెళ్ల పక్కిర్, మెంట నగేష్, మెంట సురేష్,రాంపాక పరుశరాములు, కూరెళ్ల ముత్తయ్య,కూరెళ్ల సోమయ్య,ఇంద్రాల బిక్షం,మందుల లింగయ్య,మెంట రాజు,మెంట పక్కిర్,కూరెళ్ల సోమయ్య,కూరెళ్ల యాదయ్య,కళ్లెం యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపుతున్న అధికారులు, ఉపాధ్యాయులు

**మోత్కూరు, ఫిబ్రవరి 06 (వార్త వేదిక సూర్య):** చదువులో వెనుకబడిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానం నిలిపే విధంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉదయం 5: 00 గంటలకు వారి ఇళ్లలకు వెళ్లి నిద్ర లేపాలని కలెక్టర్ సూచనలతో గురువారం నాడు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల ఇంటింటికి తహశీల్దార్, ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఆర్.ఐ., ఎం.ఈ.ఓ. & పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం ఒక్కొక్కరు ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ళను నిద్ర లేపి రానున్న వార్షిక పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రతి సబ్జెక్టులలో ఇవి మంచిగా చదువుకోవాలని సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలే ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధిస్తున్నందున వారిని ఉన్నత శిఖరాలను ఎదిగేందుకు జిల్లా కలెక్టర్ వారంలో ప్రతి బుధవారం రాత్రి ఒక్కొక్క ఉపాధ్యాయు లకు, అధికారులకు కేటాయించిన విద్యార్థిని, విద్యార్థులకు ఆ రాత్రి అక్కడే పడుకొని ఆ మరుసటి రోజు తెల్లవారుజామున 5:00





గంటలకే లేచే విధంగా అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులను నిద్ర లేపి ప్రభుత్వ పాఠశాలలో 100% ఫలితాలు సాధించే దిశగా కలెక్టర్ మొదలు పెట్టిన ఈ కార్యక్రమాన్ని అటు ఉపాధ్యాయులు, ఇటు అధికారులు సానుకూలత వ్యక్తం చేస్తున్నారు.గురువారం తెల్లవారుజామున మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరికి ఇంటింటికి మండల అధికారులు, ఉపాధ్యాయులు బృందం ఒక్కొక్కరికి ఇంటింటికి వెళ్లి విద్యార్థుల ఆత్మ నైపుణ్యాలను నింపడంతో మోత్కూరు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.యాదయ్య, తహశీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ బాలాజీ, ఎం.ఇ.ఓ & పాఠశాల ప్రదోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆర్.ఐ.సుమన్,ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య, ధర్మరపు వెంక టయ్య, ఇండ్ల రాంప్రసాద్ , బత్తిని రామకృష్ణ, మేకల శశికుమార్, కె. వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 06 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివలింగానికి జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి మార్కండేశ్వర స్వామి ఫోటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని కోరారు.

తెలంగాణ ప్రాంతం సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను సాంప్రదాయకంగా ఘనంగా జరుపు కోవాలన్నారు. పద్మశాలీల ఆరాధ్యదైవమైన మార్కండేశ్వర స్వామిని ఆయన భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, జిల్లా నాయకులు తడక వెంకటేష్, తడక రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహా రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, సురపల్లి రమేష్, భోగ స్వామి, కాసుల అంజయ్య , శంకర్ యాదవ్, సురపల్లి రాము, మంగళపల్లి రమేష్, ధర్మకర్తల మండలి ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి



అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి , ధర్మకర్తలు చిక్క వెంకటేశం , వ నం కృష్ణ , మెరుగు యతీనందం, జిట్ట చంద్రమౌళి, నక్క రామచంద్రం, ఆ టిపాముల నగేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగ అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపిద్దాం..

**ఆత్మకూర్ (ఏం)ఫిబ్రవరి7(వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో టీ యస్ యు టీ ఫ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ప్రస్తుత యం.ఎల్. సినర్సి రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం విద్యా పరిరక్షణ కోసం కృషిచేయడం జరిగిందని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు.

విద్యారంగములో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని,సి. పి. ఎస్ విధానం రద్దు చేయాలని, పెండింగ్ డి. ఎ.లను విడుదల చేయాలని, గురుకుల,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు



కింద వేతనాలు చెల్లించాలని, ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సమ్మె కాలం వేతనం ఇవ్వాలని, కనీస స్కేల్ ను అమలు చేయాలనీ, వారి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలనీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే రేపు 7-2-2025 రోజున జరిగే నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనలని అన్నారు. ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ఉపధ్యక్షులు డాక్టర్ లింగ అరుణమ్మ , పూర్వ కోశాధికారి ఈటికలా మల్లేశం, కె. జి. బి. వి. కన్వీనర్ లక్ష్మి డీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# పదవ తరగతి విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలి

**- ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్**

**రామన్నపేట :ఫిబ్రవరి 6(వార్తా వేదిక సూర్య):** ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మార్గ దర్శకంలో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపిడిఓ యాకుబ్ నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం తెల్లవారు జామున మండల వ్యాప్తంగా పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులు తమ దత్తత విద్యార్థులు తలుపు తట్టే కార్యక్రమంలో విభజించారు విద్యార్థుల ప్రగతిని ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకోవలసిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు వివరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బి. యాకుబ్ నాయక్ పలు వురు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి పలు సూచనలు చేశారు. పిల్లలను మొబైల్ లకు దూరంగా ఉంచాలని చెప్పారు. ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి ఐదువేల రూపా యలు నగదు ప్రోత్సాహకం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల విద్యాధికారి జి. జ్యోతి సీనియర్ ఉపాధ్యాయులు సృజన ఉన్నారు.

# మున్సిపాలిటీలో 100% పన్నులు చేయాలి

**- మున్సిపల్ కమీషనర్**

**మోత్కూరు, ఫిబ్రవరి 06 (వార్త వేదిక సూర్య) :** ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోపల మున్సిపల్ పన్నులను 100% వసూలు చేయాలని మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్ ఆదేశించారు.గురువారం నాడు మున్సిపల్



సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 6 మున్సిపాలిటీలు ఉన్నాయనివాటికి పోటీ పడి జిల్లాలో మోత్కూరులో 100% పన్నులు వసూలు చేసి మోత్కూరు ను ప్రథమ స్థానంలో ఉంచాలని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.అంతకు ముందు మున్సిపల్ ప్రధాన రోడ్డు ను పరిశీలించి.. రోడ్లపై చెత్త చెదారం లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది నర్సింహ్మా చారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మనెమ్మకు నివాళులర్పించిన భువన కార్మిక సంఘం నాయకులు

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి తల్లి ఎల్లమ్మ ఇటీవలి మరణించారు వారిని భువన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పరామర్శించారు అనంతరం మణెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈర్ల మైసయ్య ,వీసం



అంజయ్య, దేవరాజు పోచయ్య, బోడ అంజయ్య, దేవరాజు రమేష్ ,పసుల బాలస్వామి ,కోటం బుచ్చం, పంతుల శీను, గడ్డం జాంగిర్ ,అన్నెబోయిన నరసింహ, ఆడెపు బిక్షపతి ,ఆడెపు శ్రీరాములు ,సొప్పరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్‌కి పాలాభిషేకం

**మోటకొండూరు వార్తావేదిక సూర్య:** బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ అమలుకై కేబినెట్ తీర్మానం మరియు బీసీల కుల గణన 42% నిర్ధారించినందుకు కృతజ్ఞతగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్లా అయిలయ్య చిత్రపటాలకు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో



ముఖ్య అతిథిగా ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ పాల్గొన్నారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ జెడ్పిటిసి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.






## పలు శుభకార్యాలలో పాల్గొన్న నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఫిబ్రవరి 6 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుభాష్,బొడ్డు గోపాల్ గౌడ్,చింతపల్లి పుల్లయ్య, రమావత్ తులిసిరామ్, రమావత్ ఉమెందర్, పాత్లవత్ దస్రు నాయక్, సయ్యద్, నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## సటి చంద్రయ్య మృతి బాధాకరం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ ఏకల రాజారావు**

**దేవరకొండ ఫిబ్రవరి 6 (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం నేరడు గొమ్ము మండలం పేర్వాల గ్రామానికి చెందిన సటి చంద్రయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు పేర్వాల మాజీ ఎంపీటీసీ వెంకటయ్య అన్నారు. గురువారం పేర్వాల గ్రామంలో సటి చంద్రయ్య మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



అనంతరం కుటుంబ సభ్యులకు వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు చంద్రయ్య మాట్లాడుతూ.. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, చేపూరి చెన్నయ్య, నంది వెంకటయ్య, వెంకటయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు కబడ్డీ పోటీలు

**దేవరకొండ ఫిబ్రవరి 6 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలను స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ కొండమల్లపల్లి లో జరపగా మొదటి బహుమతిగా గౌరిగుంట తండా చెందిన క్రీడాకారులు మరియు ద్వితీయ బహుమతిగా





గుడి తౌండ కు చెందిన యువకులు గెలుపొందినారు ఇట్టి కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ ఎస్సై రామ్మూర్తి ఎంఈఓ నాగేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని క్రీడాకారులు ఉద్దేశించి యువత సరైన మార్గంలో నడవాలని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పెండ్లి పోలీస్ ఆవశ్యకతను వివరించినారు.

## తీన్మార్ మల్లన్నకు గిరిజన సంక్షేమ సంఘం మద్దతు

**దేవరకొండ ఫిబ్రవరి 6 న్యూస్ (వార్త వేదిక సూర్య):** ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ఆధిపత్య కులాల పార్టీలు,నాయకులు చేస్తున్న నష్టాలను,అన్యాయాలను అనునిత్యం Q న్యూస్ వేదికగా వివరిస్తూ బహుజనులను చైతన్య పరుస్తున్న తీన్మార్ మల్లన్నకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ వారికి పూర్తి మద్దతు తెలుపుతున్నానని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్పతి నాయక్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రామ్ నాయక్ తీన్మార్ మల్లన్నకి శాలువాగప్పి తెలియపరిచారు. వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న బీసీ నాయకుల్లో దమ్మున్నోడు,ధైర్యం ఉన్నోడు అంటూ రాజ్యాంగబద్ధంగా జనాభా దామాషా ప్రకారం మా వాటా మా కావాలని



న్యాయమైన పోరాటం చేస్తున్నాడని,స్వాతంత్ర అనంతరం ఆధిపత్య కులాలు మాత్రమే ముఖ్యమంత్రులు అవుతున్నారని, ఈ ఆధిపత్య కులాలు బహుజనుల ఓటు వేసుకొని వాళ్లు చలామణి అవుతున్నారని, మనకు రాజ్యాధికారం దూరం చేస్తున్నారని తెలియపరుస్తూ తీన్మార్ మల్లన్న బీసీ ఉద్యమంలో ఎస్సీ ఎస్టీ బీసీల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియపరుస్తూ వచ్చేది బహుజనుల రాజ్యాధికారిమని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మానాయక్ ,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నల్లగొండలో రెండవ ఏఎన్ఎం యూనియన్ల ధర్నా

**ఏఎన్ఎంల పోస్టులు పెంచాలి, 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలి**

**ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్**




**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 6(వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్‌కు సంబంధించి పోస్టులు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హత లేని వారికి 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ తోపాటు, 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని రెండవ ఏఎన్ఎం లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రెండు దశాబ్దాలుగా వీరితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు రిటైర్మెంట్ సమయంలో వట్టి చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన ఉద్ఘాటించారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టి అరకోరా జీతాలు ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక మరొకవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .2021 వ సంవత్సరంలో పిఆర్సి అమలులోకి వస్తే ఇప్పటివరకు పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం అధికారుల లోపమేనన్నారు.

గత ప్రభుత్వ కాలంలో రెండవ ఏఎన్ఎంలు తమను బేషరత్ గా రెగ్యులర్ చేయాలని పోరాటం చేశారని, అది సాధ్యం కాదని అప్పటి ప్రభుత్వం తేల్చి చెప్పిన కారణంగా కనీసం 100% గ్రాస్ శాలరీ నైన ఇవ్వాలని తాము కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ తర్వాత కార్మిక నాయకులతో జరిగిన చర్చల్లో భాగంగా గ్రాస్ శాలరీ అమలు తీరుకొరకు త్రిసభ్య కమిటీని వేశారని, కానీ ఇంతవరకు దాన్ని అమలు చేయకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పటి ప్రజా ప్రభుత్వమైనా స్పందించి వీలైనంత త్వరగా సెకండ్ ఏఎన్ఎం లకు 100% గ్రాస్ శాలరీని ఇవ్వాలని ఆయన కోరారు. పోస్టుల పెంచడంతో వీరు రెగ్యులర్ అయ్యే అవకాశం ఉందన్నారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓపి ఏఎన్ఎం ను శాంక్షన్ చేయడం, యూపీఎస్సీలలో ప్రతి సబ్ - సెంటర్ లో కాంట్రాక్ట్ ఏఎన్ఎం తో పాటు రెగ్యులర్ ఏఎన్ఎం ను నియమించడం ద్వారా మొత్తం 2000 పోస్టులు పెరిగే అవకాశం ఉందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ఆయా పోస్టులను మంజూరు చేసి నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. లేనియెడల ఈనెల 17 నుండి నిరవధిక సమ్మె చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు . అనంతరం సమస్యలతో కూడిన ప్రతిపత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం లో అందించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేవీస్ రెడ్డీ ,తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం ( ఏఐటియుసి) జిల్లా అధ్యక్షురాలు పోలే రత్నకుమారి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల గీతా రాణి,మాధురి చిత్రం సరిత,రుక్సాన,అలివేలుమంగా,సులోచన, అన్నమ్మ,ధనలక్ష్మి, హరిత ,శ్రీలత, గీత,భాగ్యలక్ష్మి, సువర్ణ, రేబాక, పుష్ప, పద్మావతి , రూప, విజయలక్ష్మి, వెంకటమ్మ, హైమవతి సునీత, చంద్రకళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**- అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన**




**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 6(వార్తా వేదిక సూర్య):**
జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరంల వయసు పైబడిన వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం కొత్తగా నియమించే విలేజ్ లెవెల్ ఆఫీసర్ నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం అన్నారు.గురువారం వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టు నిరసిస్తూ సుభాష్ విగ్రహం దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి గ్రామాల్లో పనిచేసిన వీఆర్ఏలకు జీవో నంబర్ 81,85 ప్రకారం ఇంటర్ డిగ్రీ చదివిన వారిని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగాలలో నియామకాలు చేపట్టారు 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ ల స్థానంలో వారి వారసులుగా ఉన్న 3797 మందికి విలేజ్ లెవెల్ అధికారి ఉద్యోగానికి ప్రాధాన్యత ఇచ్చి నియామకాలు చేపట్టాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన వీఆర్ఏ జేఏసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.తాతల కాలం నుండి గ్రామాలలో సేవలు చేసి వయసు పై పడటంతో పై ఉద్యోగాలకు అవకాశం లేకుండా ఆపిన వీరందరు గత 17 నెలలుగా రెవిన్యూ వ్యవస్థలోనే పనిచేస్తూ వారి వారసులుగా ఇంటర్ డిగ్రీ చదివిన 3 797 మందికి వెంటనే ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎదురుచూస్తూ ప్రజాపాలనలో కూడా నేటికీ రాకపోవడంతో నిరాశ వ్యక్తం చేయడం జరిగింది . వెంటనే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరితో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు కే నగేష్, ఏ రవి ,వీఆర్ఏ వారసులు వెంకన్న, అంజయ్య ,సయ్యద్, సుధాకర్, మట్టయ్య , రాజు , వెంకటమ్మ, యమునా రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంపై ప్రజలలో పెరుగుతున్న అవగాహన - విశేష స్పందన

**- 64వ నేత్రదానం**

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 6(వార్తా వేదిక సూర్య):**
నల్గొండ పట్టణం, పానగల్లు ప్రాంతానికి చెందిన, వార్డు నెంబర్ 2, హరిజనవాడ నివాసితులైన సింగం లింగయ్య గురువారం ఉదయం 6 గంటలకు మరణించారు. యువ ఫ్లెక్సీ సెంటర్ ఓనర్ నగేష్ ఇచ్చిన సమాచారంతో వీరి కుటుంబ సభ్యులను సంప్రది ంచామని ఇటువంటి బాధాకరమైన సందర్భంలో కూడా మేము అడిగిన వెంటనే, ఇద్దరు కార్నియల్ అంధులకు కంటి చూపును ప్రసాదించే నేత్రదానాన్ని చేయించుటకు అంగీకరించారని ఉదయం 11 గంటలకు నేత్రదానం సేకరించామని,క్లబ్ ఆఫ్



నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ వారు తెలిపారు. సింగం లింగయ్య కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ చైర్మన్ అడ్వకేట్ కేవీ ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్, మేనేజర్ డాక్టర్ పుల్లారావు, సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏచూరి శైలజ, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల, టెక్నీషియన్ జానీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామోర యాదయ్య ఇతర సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారులు సింగం రాము,సింగం వెంకన్న, కూతుర్లు రేణుక, లింగమ్మ,పార్వతమ్మ,మనవళ్లు నగేష్, వరుణ్, వర్షిత్, శివ మణికంఠ, మనవరాళ్ళు లక్ష్మి ప్రసన్న, మౌనిక పాల్గొన్నారు.





# డాక్టర్ వేణుధ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బంజారా సేవా సంఘం అధ్యక్షులు లాలు నాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 6 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి సభ్యులు కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

గురువారం రోజున అంబేద్కర్ చౌరస్తాలో వేణుధర్ రెడ్డి అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసి తదనంతరం పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బంజారా సంఘం అధ్యక్షులు రమావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, ఉపాధ్యక్షులు మధు నాయక్,కోశాధికారి నాగరాజ్ నాయక్, బంజారా సంఘం నాయకులు బాల్ సింగ్ నాయక్, గోపాల్ నాయక్, జగన్ నాయక్, రవి నాయక్,రాజు నాయక్, సుఖ్యా నాయక్,జిమ్లా నాయక్,శ్రీను నాయక్, పవన్ నాయక్ తదితర అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దామెర భీమనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాంని అభినందించిన ప్రధానోపాధ్యాయులు శ్రీ కళా శ్రీనివాస్

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 6(వార్తా వేదిక సూర్య):** మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం ఇటీవల నేషనల్ అవార్డు ఎంపికలో భాగంగా నేషనల్ జ్యూరీకి సెలెక్ట్ అయిన నేపథ్యంలో గురువారం మర్రిగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కళా శ్రీనివాస్ ని ఉన్నత పాఠశాల మర్రిగూడ లో కలిసి నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వారు తనకు బహూకరించిన పుస్తకాలలో ఒకటిని వారికి బహుకరించారు.

ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో కృషి చేయాలని సూచిస్తూ,పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు వారికి గుణాత్మక విద్యను అందించుటలో కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకటయ్య, ఉపాధ్యాయులు మాస బాలరాజు,కృష్ణారెడ్డి, శ్రీరమణ, అంజయ్య, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# డస్ట్రీలో ఓటీటీల రాజ్యం

టీటీలు.. ఒకప్పుడు వేరు.. ఇప్పుడు వేరు.. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో రాజ్యమేలుతున్నాయా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఓటీటీల నిర్వాహకులు పెట్టిన కండీషన్లకు సినిమాలు రిలీజ్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందా అంటే.. అలాంటి సీనే కనిపిస్తోంది. దీంతో ఇప్పుడు చిత్రసీమను ఓటీటీలు శాసిస్తున్నాయనే చెప్పాలి. ఒకప్పుడు ఇండస్ట్రీకి కల్పతరువుల్లా ఓటీటీలు ఉండేవి. భారీ స్థాయిలో సినిమాలు కొనుగోలు చేసేవి. పోటీపడి మరీ దక్కించుకుని స్ట్రీమింగ్ చేసేవి. కొన్ని మూవీల షూటింగ్ మొదలవ్వగానే డీల్స్ కుదుర్చుకుని.. అడ్వాన్సులు కూడా ఇచ్చేసేవి. దీంతో అనేక మంది టాలీవుడ్ కు చెందిన నిర్మాతలు.. ఓ రేంజ్ లో సినిమాలను రూపొందించేశారు.

ఓటీటీల నమ్ముకుని ఎక్కువ సినిమాలు తీసేశారు. ఓటీటీ డీల్స్ ద్వారా పెద్ద మొత్తంలో లాభాలు కూడా అందుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి మొత్తం చేంజ్ అయిపోయింది. పెద్ద.. చిన్న తేడా లేకుండా అన్ని సినిమాలను ఒకే విధంగా పరిగణనలోకి తీసుకుంటున్నాయి. వెంటనే కొనేందుకు ముందుకు రావడం లేదు. ఒకప్పుడు షూటింగ్ కు ముందు అడ్వాన్సులు ఇచ్చిన ఓటీటీలు.. ఇప్పుడు కంటెంట్ నచ్చితే గాని కొనుగోలు చేయడం లేదు. ఆడియన్స్ లో ఉన్న బజ్ బట్టి డిసైడ్ అవుతున్నాయి. టీజర్, ట్రైలర్, సాంగ్స్.. అన్నీ రివీల్ అయ్యాక అప్పుడు నిర్ణయించుకుంటున్నాయి. కొన్ని సార్లు సినిమాను చూసిన తర్వాత కొనుగోలు చేస్తున్నాయి. ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ అందుకు ముఖ్య కారణమేంటంటే.. ఓటీటీల దగ్గర కూడా మంచి కంటెంట్ ఉంటుంది. కాబట్టి మూవీ కంటెంట్ చూసి తీసుకుంటే డబ్బులు వృధా అవ్వవని ఆలోచిస్తున్నాయి. ఆ డబ్బులతో కొన్ని మూవీలు తీయొచ్చు కదా అని అనుకుంటున్నాయేమో. ఒకవేళ మూవీ కొనుగోలు చేసినా.. తాము చెప్పిన డేట్ కే రిలీజ్ చేయాలని చెబుతున్నాయి. రీసెంట్ గా కొన్ని సినిమాల విషయంలో అదే జరిగిందని ఇండస్ట్రీలో వినిపిస్తోంది. దీని బట్టి పరిస్థితి ఎలా మారిందో క్లియర్ గా తెలుస్తోంది. దీంతో ఓటీటీలు ఉన్నాయి కదా సినిమాలు రూపొందించేస్తే నిర్మాతల సంగతి అంతే. ఇటీవల ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ కూడా అలాంటి స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఓటీటీలను నమ్ముకొని మూవీలు చేసే రోజులు పోయాయని, బడ్జెట్‌లో సగం ఓటీటీల నుంచే వచ్చేస్తుందని ధైర్యంగా సినిమాలు తీసి, ఇప్పుడు కొందరు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.





# రాజాసాబ్ సంగతేంటి?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ది రాజా సాబ్. హార్రర్ కామెడీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను ముందుగా ఏప్రిల్ 10న రిలీజ్ చేయాలని మేకర్స్ భావించి రిలీజ్ డేట్ ను కూడా అనౌన్స్ చేశారు. కానీ షూటింగ్ లేటవడం వల్ల సినిమా ఇప్పుడు చెప్పిన డేట్ కు రావడం కుదరనేది అందరికీ అర్థమైపోయింది. అయినా ఇప్పటివరకు రిలీజ్ డేట్ గురించి ఎలాంటి క్లారిటీ లేకుండా రాజా సాబ్ టీమ్ ఫ్యాన్స్ ను కంగారు పెడుతుంది. వాయిదా తప్పదు కాబట్టి అదేదో చెప్పేసి కొత్త రిలీజ్ డేట్ ను త్వరగా అనౌన్స్ చేయమని ఫ్యాన్స్ నిర్మాణ సంస్థను కోరుతున్నారు. దీంతో నిర్మాతలు రాజా సాబ్ కోసం మంచి రిలీజ్ డేట్ ను వెతికే పనిలో పడినట్టు తెలుస్తోంది. పోటీ లేకుండా సోలో డేట్ అయితే బావుంటుందని భావిస్తున్నారు. పుష్ప2, కల్కి లాగా మంచి రిలీజ్ డేట్ కోసం వెతుకుతున్నారు. ఏప్రిల్ 10కి సినిమా రెడీ అవడం లేదంటే సమ్మర్ కు కూడా వచ్చే అవకాశాలు తక్కువే. దీంతో రాజా సాబ్ మేకర్స్ దసరా వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. కానీ ఇప్పటికే దసరా కానుకగా సెప్టెంబర్ 25న అఖండ2, సంబరాల ఏటిగట్టు సినిమాలు షెడ్యూల్ అయిపోయాయి. దసరాకు సెప్టెంబర్ 25కి పెద్ద గ్యాప్ కూడా లేదు. కేవలం వారం రోజులే. ఆ రెండు సినిమాల్లో ఏ సినిమాకు మంచి టాక్ వచ్చిన రాజా సాబ్ కు అనుకున్నన్ని థియేటర్లు దొరకవు. అంతేకాదు, అక్టోబర్ 2న కాంతార చాప్టర్1 రిలీజ్ కానుంది. వీటన్నింటినీ వద్దనుకుంటే ఇక నెక్స్ట్ దీపావళినే. కానీ ఆ సీజన్ ఎక్కువగా వర్కవుట్ అవదేమోనని ఆలోచిస్తున్నారట. పోనీ ఆగస్ట్ లో వద్దామంటే వార్2 వస్తుంది. వీటన్నింటినీ చూస్తుంటే రాజా సాబ్ రిలీజ్ డేట్ విషయంలో మేకర్స్ ఏదొక నిర్ణయాన్ని త్వరగా తీసుకుని అనౌన్స్ చేయడం వీలైనంత మంచిది.




# భారీ వార్ లొకేషన్ ఎక్కడంటే?

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయా దర్శకత్వంలో పాన్ ఇండియాలో 'కాంతార' కి ప్రీక్వెల్ గా 'కాంతార-2' తెరకె క్కుతోన్న సంగతి తె లిసిందే. భారీ కాన్వాస్ పై చిత్రాన్ని హెూంబలే ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. షూటింగ్ మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకూ సన్నివేశాల విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఓవైపు డైరెక్ట్ చేస్తూ మరోవైపు నటించడం అన్నది చిన్న విషయం కాదు. ఎంతో అనుభవం ఉంటే తప్ప సాధ్యం కానిది. 'కాంతార-2' కోసం ఇప్పుడలాగే శ్రమిస్తున్నాడు రిషబ్. ఓ యాక్షన్ సీక్వెన్స్ కోసం ఆఫ్ ది స్క్రీన్ లో రిషబ్ కఠోరమైన శిక్షణ సైతం తీసుకున్నాడు. ఒకేసారి కలరియపట్టు, గుర్రపుస్వారి, కత్తి యుద్ధంపై ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. ప్రత్యేక ట్రైనర్ల ఆధ్వర్యంలో ఈ శిక్షణ ముగించాడు. తాజాగా ఈ యాక్షన్ సన్నివేశం చిత్రీకరణకు రిషబ్ సిద్దమవుతున్నాడు. ఇది భారీ వార్ సీక్వెన్స్ అని తెలుస్తోంది. ఈ సన్నివేశ 500 మంది ఫైటర్లతో చిత్రీకరించడానికి రెడీ అవుతున్నారు. వీరంతా నైపుణ్యం గల ఫైటర్లు. అందరికీ యాక్షన్ కొరియోగ్రఫీలో అపార అనుభవం ఉంది. ఓభారీ లోకేషన్ లో ఈ వార్ సన్నివేశాన్ని తెరకెక్కించనున్నారు. అయితే ఆ లోకేషన్ వివరాలు ఇంకా బయటకు రాలేదు. 500 మందితో వార్ సన్నివేశం అంటే? బాహుబలి లో కాలకేయ- బాహుబలి బృందానికి మధ్య జరిగే భారీ వార్ సీన్ లాగే ఉంటుం దేమో ఈ సన్నివేశం. సినిమా మొత్తానికి ఈ సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం చెబుతోంది. ప్రస్తుతం టీమ్ ఈ వార్ సీక్వెన్స్ చిత్రీకరణ కోసం సర్వం సిద్ధం చేస్తోంది. అవసరమైన ఆయుధాలు, భారీ ఎక్విప్ మెంట్స్ అన్నింటిని రెడీ చేస్తోంది. ఈ వార్ సీక్వెన్స్ పూర్తి చేస్తే సగ భాగం షూటింగ్ పూర్తయినట్లే అంటున్నారు. ఈ సినిమా రిలీజ్ తేదీని ఇప్పటికే ప్రకటించారు. అక్టోబర్ 2న విడుదల చేస్తున్నట్లు రివీల్ చేసారు.

# కోబలితో మరో విజయం అందుకున్న నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు

టి ఎస్ఆర్ మూవీ మేకర్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు నిర్మించిన కొబలి వెబ్ సిరీస్ ఈ నెల 4 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఏడు భాషల్లో విడుదలైన కోబలి.. అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ అనిపించుకుంటోంది. ఈ సిరీస్ కు ఇంత మంచి రెస్పాన్స్ రావడం పట్ల నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కోడూరు గ్రామానికి చెందిన తిరుపతి శ్రీనివాసరావు టిఎస్ఆర్ అనే బ్యానర్ ను స్థాపించి ఇంతకు ముందు 'తికమకతాండ'అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో ఆయన కొడుకులను హీరోలుగా పరిచయం చేస్తూ నిర్మించిన తికమకతాండ రెండు తెలుగు రాష్ట్రాల్లో 130కి పైగా థియేటర్స్ లో విడుదలై మంచి విజయం సాధించింది. తర్వాత స్ట్రీమింగ్ పార్టనర్ ఆహాలోనూ ఆకట్టుకుంటోంది.మొదటి సినిమా ఇచ్చిన ఉత్సాహంతోనే కోబలి వెబ్ సిరీస్ ను నిర్మించారు. ఈ సిరీస్ ప్రపంచ వ్యాప్తంగా ఏడు భాషల్లో విడుదలైంది. వీటిలో తెలుగు , హిందీ , తమిళ్ , మలయాళం , కన్నడ , బెంగాలీ , మరాఠీ భాషల్లో డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమ్ అవుతోందిప్పుడు.'కోబలి' సిరీస్ లో రవి ప్రకాష్, రాకీ సింగ్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫ్యాక్షన్ డ్రాప్ లో రివెంజ్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ కు ఆడియన్స్ నుంచి గొప్ప స్పందన వస్తోంది. డిస్నీ ప్లస్ లో ఇలాంటి కంటెంట్ ఇంతకు ముందు చూడలేదు అనేలా యాక్షన్ సీక్వెన్స్ లను రూపొందించారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ రివెంజ్ డ్రామాలోని ఇంటెన్స్‌కు ప్రేక్షకులకు ఫిదా అవుతున్నారు.




# అందాల ప్రగ్యా



ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్దకాలం అయినా ప్రగ్యా జైస్వాల్ సాలిడ్ స్టార్‌డంను దక్కించుకోవడంలో మాత్రం సఫలం కాలేదు. కొన్ని సినిమాలు సక్సెస్ అయినా ఈమెకి మాత్రం ఆ క్రెడిట్ దక్కలేదు. అఖండ, డాకు మహారాజ్ సినిమాల్లో నటించి సక్సెస్ దక్కించుకున్నా ప్రగ్యా జైస్వాల్ వెంట వెంటనే ఆఫర్లు మాత్రం దక్కించుకోలేక పోతుంది. ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు ఆఫర్ల కోసం ఈ అమ్మడు ఎదురు చూడాల్సి వస్తుంది. ఈ పదేళ్ల కాలంలో ఈ అమ్మడు చేసిన సినిమాలు చాలానే ఉన్నాయి, కొన్ని హిట్ అయితే ఎక్కువ శాతం నిరాశ పరిచాయి. అయినా ఇండస్ట్రీలో కొనసాగడానికి కారణం అందం అనడంలో సందేహం లేదు. 'లైలా' ట్రైలర్ అదిరింది ప్రగ్యా జైస్వాల్ తన అందమైన ఫోటో షూట్‌ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా మూడు మిలియన్ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ప్రగ్యా జైస్వాల్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. ఇంతటి అందమైన ప్రగ్యా జైస్వాల్‌కి ఎందుకు వరుసగా ఆఫర్లు రావడం లేదు, ఎందుకు ఇప్పటి వరకు సరైన బ్రేక్ దక్కలేదు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ ఉంటారు. కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటి వరకు ప్రగ్యా తన అందంతో ఆఫర్లు దక్కించుకోవాల్సి వస్తుంది. నటన పరంగా కొన్ని సినిమాల్లో అవకాశం దక్కడంతో మెప్పించింది. అయినా నటిగా ఛాన్స్ దక్కడం లేదు. తాజాగా మరోసారి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన అందమైన ఫోటో షూట్‌ను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అంటూ తన అందాల ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. సింపుల్ ఔట్ ఫిట్‌లో మెడలో ఆభరణాలు ఏమీ లేకుండా క్లీవేజ్ షో చేస్తూ చూపు తిప్పుకోనివ్వకుండా అందంగా ఉన్న ప్రగ్యా జైస్వాల్ మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. ఇలాంటి ఫోటోలను షేర్ చేయడంతో ఫిల్మ్ మేకర్స్ పిలిచి ఆఫర్లు ఇస్తున్నారు. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో ఆ సినిమాలు ఆకట్టుకోవడం లేదు, ఒక వేళ హిట్ అయినా ఈమెకు పెద్దగా గుర్తింపు రావడం లేదు. ముందు ముందు అయినా ప్రగ్యా జైస్వాల్‌కి హీరోయిన్‌గా మంచి ఆఫర్లు వస్తాయా అంటూ ఆమె ఫాలోవర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్ సినిమాల విషయానికి వస్తే ఈ ఏడాదిలో డాకు మహారాజ్‌తో మొదలు పెట్టింది.



# తెలుగు సినిమా పుట్టినరోజు సందర్భంగా చాంబర్ కీలక నిర్ణయాలు

తెలుగు సినిమా పుట్టిన రోజుగా చేయాలని నిర్ణయించింది తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇకపై ప్రతి యేడాది ఈ రోజును తెలుగు సినిమా పుట్టిన రోజుగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం అందించే అవార్డులతో పాటు, ఛాంబర్ తరపు నుంచి వివిధ కేటగిరీల్లో అవార్డులు కూడా అందించాలనే నిర్ణయం జరిగింది. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని నిర్ణయం జరిగింది. ఈ జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. తొలి తెలుగు టాకీ సినిమాకు సంబంధించి వివరాలను ఎంతో రీసెర్చ్ చేసి భక్త ప్రహ్లాద గురించి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ కృషిని గుర్తు చేసుకుంటూ.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ ఆధ్వర్యంలో ఇదే వేదికపై ఆయన రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇక తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ రైటర్ పరుచూరు గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ.. "తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తరఫున తెలుగు సినిమా దినోత్సవం మొదటిసారి చేయడం జరుగుతుంది. అంతకు ముందు కొన్ని సంస్థలు చేశాయి. ఈయేడాది నుంచి ఛాంబర్ తరపు నుంచి చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా అనేది మా అందరికీ తల్లి లాంటిది. తెలుగు సినిమా ఛాంబర్ మదర్ బాడీ ఇక నుంచి ప్రతి సంవత్సరం చేయాలని డిసైడ్ చేశాం. మొదటి యేడాది కాబట్టి ఈ సారి నార్మల్ గా చేస్తున్నాం. నెక్ట్స్ ఇయర్ నుంచి గ్రాండ్ గా నిర్వహించబోతున్నాం. పాత తరం కళాకారులకు మరిన్ని సన్మానాలు చేస్తాం. సినిమా హిస్టరీ గురించి చెబితే.. సినిమా అనేది ఫస్ట్. బర్త్ ఆఫ్ సినిమా ముఖ్యం. చాలామంది ఎన్నో చరిత్రలు క్రియేట్ చేశారు " అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**